COMMUNIST PARTY OF INDIA (MARXIST)

ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

విజయవాడ,
**తేదీ : 8 మే, 2017.**

**శ్రీయుత నారా చంద్రబాబునాయుడు గారికి**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము,
అమరావతి.

**ప్రచురణార్థం:** ఈరోజు సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాను. **– జె.ప్రభాకర్,** ఆఫీస్ కార్యదర్శి

ఆర్యా!

**విషయం: విద్యుత్ కాంట్రాక్టు కార్మికులు, ఆశా వర్కర్ల వేతనాలు పెంచాలని కోరుతూ...**

ఆంధ్రప్రదేశ్ విద్యుత్ శాఖలో 23 వేలమంది కాంట్రాక్టు కార్మికులుగా పనిచేస్తున్నారు. వీరిని రెగ్యులరైజ్ చేస్తామని తెలుగుదేశం పార్టీ ఎన్నికల ప్రణాళికలో హామీ ఇచ్చారు. నేటికీ ఆ హామీ అమలుకాలేదు. విద్యుత్ శాఖలో కాంట్రాక్టు కార్మికుల పని చాలా కీలకమైంది. వీరు లేకుండా విద్యుత్ శాఖలో ఏ పనీ జరగదు. ఏళ్ళ తరబడి చాలీచాలని జీతాలతోనే పని చేస్తూ ప్రభుత్వం రెగ్యులరైజ్ చేస్తుందని ఆశగా ఎదురు చూస్తున్నారు. మూడేళ్ళు గడిచినా వారిని రెగ్యులరైజ్ చేయడం గురించి ప్రభుత్వం పట్టించుకోలేదు. తెలంగాణా రాష్ట్రంలో పనిచేస్తున్న విద్యుత్ కాంట్రాక్టు కార్మికులను రెగ్యులరైజ్ చేస్తున్నట్లు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించారు. అదే విదంగా మన రాష్ట్రంలో పనిచేస్తున్న విద్యుత్ కాంట్రాక్టు కార్మికులను కూడా రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తున్నాము.

రాష్ట్రంలో 40 వేలమంది ఆశా వర్కర్లుగా పనిచేస్తున్నారు. గత 10సం॥లుగా గ్రామ స్థాయిల్లో అనేక కార్యక్రమాలు వీరు నిర్వహిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ సమీక్ష ప్రకారం ఆశా వర్కర్లు వచ్చిన తరువాత గ్రామీణ ప్రాంతాల్లో ప్రసూతి మరణాలు తగ్గాయి. కేంద్ర పథకాలతోపాటు రాష్ట్ర ప్రభుత్వం వీరితో అదనపు పనులు చేయిస్తుంది. కానీ వీరికి వేతనాలు లేకుండా కేవలం కేంద్ర ప్రభుత్వం ఇచ్చే పారితోషికంతో సరిపెడుతున్నారు. కేవలం 1000–1500లు మాత్రమే వారికి అందుతున్నాయి. వీరికి కేంద్ర ప్రభుత్వం యూనిఫాం క్రింద ఇచ్చే రూ.500లు గత నాలుగు సంవత్సరాలుగా ఇవ్వడంలేదు. మరోవైపు యూనిఫాంలు వేసుకు వెళ్లకపోతే అధికారులు పెనాల్టీల పేరుతో వారికి చెల్లించే పారితోషికంలో కోత విధిస్తున్నారు. వీరిలో 5000 మంది ఆశావర్కర్లు ఏజెన్సీ ప్రాంతాల్లో గత 20 ఏళ్ళుగా పని చేస్తున్నారు వారికి చెల్లిస్తున్న పారితోషికం రూ. 400లు నుండి 20 ఏళ్ళుగా ఒక్క రూపాయి కూడా పెంచలేదు. ఇటీవల తెలంగాణా ప్రభుత్వం ఆశా వర్కర్లకు కేంద్ర పారితోషికాలతోపాటు నెలకు రూ.6,000లు కనీస వేతనం చెల్లిస్తామని ప్రకటించింది. మన రాష్ట్రంలో పనిజేస్తున్న ఆశా వర్కర్లకు కూడా నెలకు రూ.6,000లు వేతనం ఇవ్వాలని, వారు చేస్తున్న అదనపు పనికి పారితోషికాలు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నాము.

**అభివందనములతో...**

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి